

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

శనివారం

13 సెప్టెంబర్ 2025 పేజీలు : 08


సర్వేపల్లిలో జరుగుతున్న అవినీతి కార్యకలాపాలపై

## సీబీఐ విచారణకు సిద్ధమా ?

### సోమిరెడ్డికి ఛాలెంజ్ విసిరిన కాకాణి



నెల్లూరు, మేజర్‌న్యూస్ :

సర్వేపల్లిలో జరుగుతున్న అవి నీతి కార్యకలాపాలపై ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డికి దమ్ము, ధైర్యం ఉంటే సీబీఐ విచారణకు సిద్ధపడాలని మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి సవాల్ విసిరేరు. శు క్రవారం నెల్లూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకరు ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సర్వేపల్లి నియోజకవర్గంలో అన్ని అను మతులతో గ్రావెల్ తరలిస్తు న్నారని సోమిరెడ్డి మీడి యా సాక్షిగా మాట్లాడిన వ్యాఖ్యలకు తాను ఛాలెం జ్ విసురుతున్నా సర్వేపల్లి నియోజకవర్గంలో, వెంకటాచలంలో, నాగంబుట్ల వారి కండ్రిగలో జరుగు తున్న గ్రావెల్ త్రవ్వకాలకు ఎంత మేర అనుమతులున్నాయో, ఎంత గ్రావెల్ త్రవ్వకాలు జరిగాయో మీడియా సమావేశం ఏర్పాటు చేసి, ఆధారాలతో సహా సోమిరెడ్డి చూపించాలని డిమాండ్ చేశారు. తాను లావేనని తనకు తినింది తిన్నట్లు ఒంటికి పడుతుందని సోమిరెడ్డి లాగా కుళ్ళు, కుతంత్రాలు నాలో లేవన్నారు. మీడియాను గ్రావెల్ తవ్వకాలు జరిగే ప్రదేశానికి తీసుకొని వెళ్ళి, గ్రావెల్ త్రవ్వకాలు, వాటి తాలూకు అనుమతులు చూపించే దమ్ము

-మిగతా 2లో

- అధికారులు ఈ విషయంలో కఠినంగా వ్యవహరించాలి
- అనధికారిక లేఅవుట్లను ఎల్ఆర్ఎస్ ద్వారా రెగ్యులైజ్ చేయించుకోండి
- గతంలో 14 శాతం ఉన్న అక్రమ లేఅవుట్ల రెగ్యులైజ్ ఫీజును ప్రభుత్వం 7 శాతానికి తగ్గించిన సదావకాశాన్ని రియల్టర్లు సద్వినియోగం చేసుకోవాలి
- అనధికారిక లే అవుట్ల నుంచి ప్రభుత్వం వసూలు చేసే అపరాధ రుసుం ద్వారా గ్రామాలలో రోడ్లు, డ్రైన్లు లాంటి మౌలిక సదుపాయాలు కల్పిస్తాం
- అనధికారిక లే అవుట్ల వల్ల ప్రభుత్వ ఖజానాకు గండి పడడమే కాకుండా ప్లాట్లు కొన్నవాళ్ళు కూడా నష్ట పోతున్నారు
- అనధికారిక లే అవుట్ల నుంచి అపరాధ రుసుం వసూలు చేయడంలో అధికారులు ప్రత్యేక చొరవ చూపాలి
- ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి



## అక్రమ లేఅవుట్లను ఆదిలోనే అడ్డుకోవాలి



కోవూరు, మేజర్‌న్యూస్ :

కోవూరు నియోజకవర్గ పరిధిలో నుడా నిబంధనలు పాటించని అనధికార లే అవుట్ల యజమానులు 2025 అక్టోబర్ 30వ తేదీలోపు అపరాధ రుసుం చెల్లించి రెగ్యులైజేషన్ చేసుకోవాలని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి కోరారు. నెల్లూరు అర్బన్ డెవలెప్మెంట్ అథారిటి (నుడా) అధికారులతో కలిసి కోవూరు గ్రామంలోని పీవీఆర్ కల్యాణం మండపంలో శుక్రవారం నిర్వహించిన లే అవుట్ రెగ్యులైజేషన్ స్కీమ్ అవగాహన సదస్సులో ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ.. అనధికారిక లే అవుట్ల వల్ల ప్రభుత్వ ఖజానాకు గండి పడడమే కాకుండా ప్లాట్లు కొన్నవాళ్ళు కూడా నష్టపోతున్నారన్నారు. గత ప్రభుత్వంలో కొందరు రియల్టర్లు అనధికారికంగా వేసిన లే అవుట్లలో ప్రజా ప్రయోజనం వదలాల్సిన 10 శాతం స్థలం వదలలేదని, వారికి అవగాహన కల్పించి 7 శాతం అపరాధ రుసుం కట్టించడంలో అధికారులు చొరవ చూపాలని కోరారు. అక్రమ లేఅవుట్లను అరికట్టే విషయంలో ఆదిలోనే అధికారులు కఠినంగా వ్యవహరించాలని కోరారు. అనధికారిక లేఅవుట్లలో 90 శాతానికి పైగా

-మిగతా 2లో

ప్రజల అవసరాలు గుర్తించి పరిపాలన చేసే

## మానవతావాది చంద్రబాబు నాయుడు

- జగదేవి పేటలో 50 లక్షలతో సీసీ రోడ్ల ప్రారంభోత్సవం
- మరో 50 లక్షల నుడా నిధులతో డ్రైన్ల నిర్మాణానికి శ్రీకారం
- విజయదశమి కానుకగా ఆటో సోదరుల ఖాతాలలో రూ.15 వేలు
- యూనివర్సిల్ హెల్త్ స్కీం ద్వారా ప్రతి ఒక్కరికి 25 లక్షల ఆరోగ్య భీమా కల్పించిన ఘనత కూటమి ప్రభుత్వానిదే..

### ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి



నెల్లూరు, మేజర్‌న్యూస్ :

అభివృద్ధి, సంక్షేమం ఏకకాలంలో అమలు చేసే పాలనా దక్షత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకే సాధ్యమని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. ఇందుకూరుపేట మండలం

- 2లో

రాజకీయాలకు అతీతంగా..

## నవరాత్రి ఉత్సవాలు

- ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి
- శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి శరన్నవరాత్రుల సన్నాహక సమావేశం




నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :

నెల్లూరు నగరం దుర్గామిట్టలో కొలువైయున్న శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి శరన్నవరాత్రుల ఉత్సవాలను రాజకీయాలకు అతీతంగా, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఘనంగా నిర్వహించాలని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అన్నారు. ఈనెల 22 నుంచి అక్టోబర్ 2 వరకు జరిగే ఈ ఉత్సవాల ఏర్పాట్లపై ఆర్‌డిఓ, నగర డిఎస్‌పి, వివిధ శాఖల అధికారులతో ఆయన శుక్రవారం సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు

-మిగతా 2లో

# ప్రథమ చికిత్స ప్రాముఖ్యతపై ప్రజలకు అవగాహన కల్పించాలి

## లాప్రోస్కోపిక్ సర్జన్ జనరల్ డాక్టర్ మాదాల వెంకట తరుణ్



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** వరల్డ్ ఫస్ట్ ఎయిడ్ డే ని పురస్కరించుకొని జిల్లా యువజన సంక్షేమ శాఖ (సెట్నేల్), కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (పిఎంపి అసోసియేషన్ ఆఫ్ ఇండియా), నెహ్రూ యువ కేంద్ర సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం ప్రపంచ ప్రథమ చికిత్స దినోత్సవం సందర్భంగా నెల్లూరు రూరల్ నియోజకవర్గం బుజబుజనెల్లూరులోని డివిఎన్‌యం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రథమ చికిత్సపై అవగాహన సదస్సు, ఫస్ట్ ఎయిడ్ బాక్స్ అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాదాల స్పెషాలిటీ హాస్పిటల్ వ్యవస్థాపకులు డాక్టర్ మాదాల వెంకట్ తరుణ్ మాట్లాడుతూ.. ప్రథమ చికిత్స యొక్క ఆవశ్యకతపై విద్యార్థి దశ నుంచే అవగాహన కలిగి ఉన్నట్లయితే ప్రమాదంలో గాయపడిన వారికి, తీవ్ర అనారోగ్యానికి గురైనవారికి, హఠాత్తుగా సంభవించే ప్రమాదాలు వల్ల ప్రజలు అస్వస్థతకు గురైనప్పుడు చికిత్స చేసి దాని తీవ్రతను తగ్గించే అవకాశం ఉంటుందన్నారు. ప్రథమ చికిత్స ద్వారా ప్రాణాలు ఎక్కువ శాతం కాపాడే అవకాశం ఉంటుందని, దీనిని దృష్టిలో ఉంచుకొని సకాలంలో స్పందించాలని ఆయన అన్నారు. అత్యవసర వైద్య సాయం ప్రాణాలు కాపాడే అపురూపమైన సాయం అని పేర్కొన్నారు. ప్రమాదం జరిగినప్పుడు బాధితులకు అందజేసే చిన్న సాయంతో వారి నిండు జీవితాలను నిలబెట్టుకోవచ్చని తెలిపారు. అనంతరం సెట్నెల్ సీఈఓ ఏ.నాగేశ్వరరావు మాట్లాడుతూ.. ప్రమాదాలు కారణంగా వేల సంఖ్యలో ప్రాణాలు విడుస్తున్నారని, ప్రథమ చికిత్స అనేది ఓ నైపుణ్యత మాత్రమేనని, ఇది చేసేందుకు వైద్యులే కానవసరం లేదన్నారు. ఏ ప్రమాదానికి ఎలా స్పందించాలో తెలిస్తే ప్రతి ఒక్కరూ ఫస్ట్ ఎయిడ్ డాక్టర్లేనన్నారు. వివిధ రకాల ప్రమాదాల సందర్భంలో ప్రథమ చికిత్స ఎలా అందించాలో విద్యార్థులు అవగాహన కలిగి ఉండి బాధితులకు ప్రథమ చికిత్స అందించి వారికి మెరుగైన వైద్యం కోసం సమీపంలోని అన్ని వసతులు ఉన్న వైద్యశాలకు తరలించి ప్రాణాలు నిలబెట్టాలని సూచించారు. అలాగే 25 వ డివిజన్ కార్పొరేటర్ బద్దెపూడి నరసింహ గిరి మాట్లాడుతూ.. ప్రాణాలను కాపాడడంలో ప్రథమ చికిత్స పాత్ర గురించి అవగాహన పెంచడానికి ఈ దినోత్సవాన్ని అంతర్జాతీయ రెడ్ క్రాస్, రెడ్ కెసెంట్ సొసైటీలు 2000 సంవత్సరం నుంచి ప్రతి సంవత్సరం సెప్టెంబర్ రెండో శనివారం జరుపుతాయని తెలిపారు. రెండో శనివారం స్కూల్‌కి సెలవు కావున ఈరోజు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పీఎంపీలు జడ్పీ హైస్కూల్‌కు ఫస్ట్ ఎయిడ్ బాక్స్‌ని అందజేశారు. అనంతరం వక్తలు డాక్టర్ వెంకట తరుణ్‌కి శాలువాతో ఘనంగా సన్మానించారు.

కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్ర యూత్ ఆఫీసర్ ఏ.మహేందర్ రెడ్డి, హైస్కూల్ హెడ్మాస్టర్ వెంకటరమణ, సెట్నల్ మేనేజర్ శ్రీనివాసరావు, టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి జన్ని రమణయ్య, పీహెచ్‌పీ జిల్లా నాయకులు అనుముల జయప్రకాష్, శాఖవరపు వేణుగోపాల్, గోరంట్ల శేషయ్య, దేవరకొండ శ్రీనివాసులు, సెట్నల్ సిబ్బంది సయ్యద్ అబ్దుల్ గయాజ్, కే.వెంకటేశ్వర్లు, ఎన్వైకే స్టాఫ్ ఎం.కవిత తదితరులు పాల్గొన్నారు.

# అందుబాటులో యూరియా

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని బండగానిపల్లి రైతుసేవా కేంద్రానికి 18 టన్నుల యూరియా వచ్చినట్లు ఉదయగిరి సబ్ డివిజన్ ఇన్చార్జి వ్యవసాయ సంచాలకులు పీ.చెన్నారెడ్డి శుక్రవారం తెలిపార . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇటీవల ఉదయగిరి రైతుసేవా కేంద్రం-2కి 18 టన్నుల యూరియా రాగా రైతులందరికీ దక్కలేదు. దీంతో రైతుల అవసరాన్ని దృష్టిలో ఉంచుకుని సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. వారు స్పందించి మరో 18 టన్నుల యూరియా పంపించారన్నారు. త్వరలో మరో 18 టన్నుల యూరియా తిరుమలాపురం రైతుసేవా కేంద్రానికి వస్తుందన్నారు. సోమవారం నుంచి మండలంలోని బండగానిపల్లి, జీ.చెరువుపల్లి రైతుసేవా కేంద్రాల పరిధిలో పంటల సాగు చేసిన రైతులకు ఈ యూరియా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.

గడ్డిజొన్న, జామాయిల్ రైతులకు యూరియా పంపిణీ చేయరన్నారు. కావున రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# ప్రజల అవసరాలు గుర్తించి పరిపాలన చేసే మానవతావాది చంద్రబాబు నాయుడు

*(మొదటి పేజీ తరువాయి)*

జగదేవి పేట గ్రామంలో 50 లక్షలతో నిర్మించిన సిసి రోడ్ల ప్రారంభోత్సవం, మరో 50 లక్షల నుడా నిధులతో నిర్మించనున్న డ్రైన్ల నిర్మాణాలకు శంఖుస్థాపన కార్యక్రమాలలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డికి జగదేవి పేట కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. 50 లక్షల 15 ఆర్థిక సంఘ నిధులు, ఎన్‌ఆర్‌ఈజీఎస్ ఫండ్స్‌తో నిర్మించిన సీసీ రోడ్ల ప్రారంభోత్సవ అనంతరం నుడా ఛైర్మెన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డితో కలిసి జగదేవిపేట గ్రామ పరిధిలో ఆమె 50 లక్షల నుడా నిధులతో డ్రైన్ల నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ.. ఆర్థిక ఇబ్బందులను అధిగమించి తల్లికి వందనం, మత్స్యకార సేవలో, అన్నదాత సుఖీభవ తదితర సంక్షేమ పథకాలను విజయవంతంగా అమలు చేశారంటూ సీఎం చంద్రబాబు నాయుడు కార్యదక్షతను కొనియాడారు. నేపాల్ అల్లర్లలో చిక్కుకున్న తెలుగు వారిని సురక్షితంగా స్వదేశానికి రప్పించి మంత్రి లోకేష్ తన సమర్థతను నిరూపించుకున్నారన్నారు. చంద్రబాబు నాయుడు నాయకత్వంలో పని చేయడం అదృష్టంగా భావిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్‌ల నాయకత్వంలో ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. పల్లె పండుగ పేరుతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని గుంతల రహిత రాష్ట్రంగా మార్చిన ఘనత ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌దేనన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మహిళల ఆదరాభిమానాలు చూరగొంటున్న స్త్రీశక్తి మహోన్నత సంక్షేమ పథకంగా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అభివర్ణించారు. విజయదశమి కానుకగా ప్రభుత్వం ఆటో సోదరులకు 15 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించబోతున్నట్టు



ఆమె తెలిపారు. ధనిక, పేద వ్యత్యాసం లేకుండా యూనివర్సిల్ హెల్త్ స్కీం ద్వారా రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి 25 లక్షల ఆరోగ్య బీమా కల్పించిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 14 నెలలో 14సార్లు అనారోగ్య పీడితులకు సీఎంఆర్‌ఎఫ్ ద్వారా ఆర్థిక చేయూత నిచ్చిన మహోన్నత మానవతావాదిగా ఆమె సిఎం చంద్రబాబు నాయుడుని ప్రశంసించారు. జగదేవి పేట గ్రామానికి కావాల్సిన రోడ్లు, డ్రైన్లు లాంటి మౌలిక సదుపాయాలు కల్పిస్తానని ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీని దశల వారీగా అమలు చేస్తానన్నారు. గత ప్రభుత్వ హయాంలో పేదల ఇళ్ళు, ఇళ్ల స్థలాల కేటాయింపులలో జరిగిన అవకతవకలను సరిదిద్ది త్వరలోనే అర్హులైన పేదల సొంతింటి కల సాకారం చేస్తామన్నారు. కార్యక్రమంలో టిడిపి ఇందుకూరుపేట మండల అధ్యక్షులు ఏకొల్లు పవన్ కుమార్ రెడ్డి, స్థానిక టిడిపి నాయకులు కూకటి వెంకటేశ్వర్లు రెడ్డి, కుదురు రాధాకృష్ణారెడ్డి, కుదురు చంద్రారెడ్డి, బొల్లినేని రవి నాయుడు, హరినాయుడు, మల్లికార్జున నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ లేఅవుట్లను ఆదిలోనే అడ్డుకోవాలి



*(మొదటి పేజీ తరువాయి)*

గత ప్రభుత్వ హయాంలో వేసినవేనని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. అక్రమ లేఅవుట్ల నుంచి వసూలు చేసే అపరాధ రుసుం ద్వారా స్థానికంగా రోడ్లు, డ్రైన్లు అభివృద్ధి చేస్తామన్నారు. లే అవుట్ రెగ్యులైజేషన్ స్కీమ్ ద్వారా కలిగే ప్రయోజనాలను ప్రజలకు వివరించడంతో పాటు అక్రమ లేఅవుట్లతో ఎదురయ్యే ఇబ్బందులపై అధికారులు చైతన్యపరచాలని ఆమె తెలిపారు. ఎల్‌ఆర్‌ఎస్‌ను విజయవంతం చేయడంలో అధికారులు చొరవ చూపాలని అక్రమాలు సరిదిద్దుకునేందుకు ఎల్‌ఆర్‌ఎస్ అద్భుత అవకాశమన్నారు. రియల్టర్లతో పాటు ప్లాట్ల యజమానులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ఆకాంక్షించారు. కార్యక్రమంలో నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, జాయింట్ కలెక్టర్ కార్తీక్, జెడ్పి వైస్ ఛైర్మెన్ శ్రీహరికోట విజయలక్ష్మి, పెన్నా డెల్టా ఛైర్మెన్ జెట్టి రాజగోపాలరెడ్డి, బుచ్చిరెడ్డిపాళెం మున్సిపల్ ఛైర్‌పర్సన్ మోర్ల సుప్రజ మురళి, జొన్నవాడ ఆలయ ఛైర్మెన్ తిరుమూరు అశోక్ రెడ్డి, ఎంపిపి పార్వతి, నుడా అధికారులు అల్లంపాటి పెంచలరెడ్డి, హిమబిందు పాల్గొన్నారు.

## సర్వేపల్లిలో జరుగుతున్న అవినీతి కార్యకలాపాలపై

# సీబీఐ విచారణకు సిద్ధమా ?

*(మొదటి పేజీ తరువాయి)*

సోమిరెడ్డికి ఉందా అని ప్రశ్నించారు. లీగల్‌గా గ్రావెల్ ఎత్తుతుంటే, చెత్తాచెదారాలతో గుంతలు పూడ్చాల్సిన అవసరం ఏముందన్నారు. తనపై సోమిరెడ్డి పెట్టిన కేసులకు, చేసిన ఆరోపణలకు సిబిఐ విచారణకు సిద్ధంగా ఉన్నానని తెలిపారు. ఇప్పటికే సిబిఐ ఒకదఫా క్లీన్ చీట్ ఇచ్చింది మరలా విచారణకు సిద్ధమన్నారు. ప్రభుత్వం వాళ్లదే కనుక సిబిఐ విచారణ చేయించి, గతంతో పాటు, ప్రస్తుతం సర్వేపల్లిలో జరుగుతున్న అవినీతిని నిగ్గుతేల్చాలని కోరారు. జగన్మోహన్ రెడ్డిని దూషిస్తే చంద్రబాబు మంత్రి పదవి అవకాశం ఇస్తాడనే భ్రమలో సోమిరెడ్డి ఉన్నాడు. సోమిరెడ్డి జగన్మోహన్ రెడ్డి కాలిగోటికి కూడా సరిపోడు అన్నారు. జగన్మోహన్ రెడ్డి ని విమర్శించే స్థాయి సోమిరెడ్డికి లేదని తెలిపారు. రాష్ట్రంలోని బస్సులన్నీ మళ్లించి, సూపర్ సిక్స్ సభకు పంపారు. రాష్ట్రంలోని పోలీసులు అందరినీ సభలో పెట్టుకున్నారని చెప్పారు. సూపర్ సిక్స్ సభకు రాని వారిపై ఫైన్లు వేశారు, అన్నదాత పోరు కార్యక్రమానికి వస్తే కేసులు పెట్టారని ఆరోపించారు. ఎన్ని కేసులు పెట్టినా, సూపర్ సిక్స్ సభ కంటే ఎక్కువ మంది అన్నదాత పోరు కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారని పేర్కొన్నారు. అధికారాన్ని చూపినా, సూపర్ సిక్స్ సభకు జనాల్లో ఆదరణ కరువైందని వివరించారు.

# రాజకీయాలకు అతీతంగా నవరాత్రి ఉత్సవాలు

*(మొదటి పేజీ తరువాయి)*



కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి కూడా పాల్గొన్నారు.

**భక్తికి ప్రాధాన్యత- సాధారణ భక్తుడిగా..**

ఎమ్మెల్యే కోటంరెడ్డి మాట్లాడుతూ.. తనకు అమ్మవారు అంటే ఎంతో భక్తి ఉందని, అందుకే ఎమ్మెల్యే అనే హోదాను దేవస్థానం బయ టే వదిలిపెట్టి సాధారణ భక్తుడిగా గుడిలోకి వస్తానని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ హోదాలను ఆలయం వెలుపలే వదిలివేయాలని ఆయన కోరారు. రాజకీయ ఫ్లెక్సీలు, జెండాలు కట్టవద్దని, తన రాజకీయ ఎజెం డా కేవలం ఎన్నికల వేళ మాత్రమే ఉంటుందని స్పష్టం చేశారు. ఆధ్యా త్మిక వాతావరణంలో భక్తులకు మెరుగైన సేవలను అందించాలని సూచించారు.

**అధికారులకు పూర్తి స్వేచ్ఛ..**

సాధారణ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఏర్పాట్ల విషయంలో వారికి పూర్తి స్వేచ్ఛ ఇస్తున్నట్లు చెప్పారు. దాతలు వచ్చినప్పుడు వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలకాలని సూచించారు. ఉత్సవాల నిర్వహణకు 10 మందితో కూడిన ట్రస్ట్ బోర్డు కమిటీని ఏర్పాటు చేసినట్లు ఆయన వెల్లడించారు. భక్తులందరూ అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఆయన ఆకాంక్షించారు.

# గంధ మహోత్సవాన్ని విజయవంతం చేయండి

## ఆత్మకూరు ఆర్డీవో బి.పావని



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** ఈనెల 18వ తేదీ జరగనున్న ఏఎస్ పేటలోని శ్రీ హజ్రత్ సయ్యద్ ఖాజా రహమతుల్లా నాయబ్ రసూల్ వారి 252వ గంధ మహోత్సవాన్ని విజయవంతం చేయాలని ఆత్మకూరు ఆర్డీవో బీ పావని పేర్కొన్నారు రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆదేశాలు మేరకు ఆత్మకూర్ ఆర్డీవో బి.పావని ఆధ్వర్యంలో గందోత్సవానికి చేపట్టాల్సిన ఏర్పాట్లపై సమీక్షించారు ఆత్మకూరు ఆర్డీవో పావని రాష్ట్ర ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ డైరెక్టర్ అబ్బూరి రమేష్ నాయుడు సంఘం సీఐ వేమారెడ్డి సర్పంచ్ షేక్ జిలాని భాష టిడిపి మండల ఉపాధ్యక్షులు పులిమి సుధాకర్ రెడ్డిదర్గా ఈవో షేక్ మహమ్మద్ హుస్సేన్ మండల ప్రధాన కార్యదర్శి షేక్ ఖాదర్ బాషా వివిధ శాఖల అధికారులతో కలసి గ్రామంలోని పార్కింగ్ స్థలాలను యాత్రికులకు కల్పించే వసతులపై పరిశీలించారు అనంతరం తాహసిల్దార్ కార్యాలయంలో అధికారులతో గంధోత్సవానికి ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు గంధ మహోత్సవం విజయవంతానికి అధికారులు నాయకులు అందరూ కృషి చేయాలని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని ఆర్డీవో ఆదేశించారు. పార్కింగ్ స్థలాల్లో మంచినీటి వసతి విద్యుత్తు లైటింగ్ టాయిలెట్స్ ప్రత్యేక వైద్య శిబిరం తదితర ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు అలాగే గ్రామంలో పారిశుద్ధ్య పనులను ముమ్మరంగా చేపట్టాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ అనిల్ కుమార్, ఎస్ఐ ఎ.సైదులు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వాటర్ ప్లాంట్‌ను పునరుద్ధరించాలని సీపీఎం డిమాండ్




**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ నియోజకవర్గం పరిధిలోని 25వ డివిజన్, బుజబుజ నెల్లూరు మిట్ట మీద ఉన్న వాటర్ ప్లాంట్‌ను పునరుద్ధరించాలని సిపిఎం పార్టీ 25 డివిజన్ శాఖ ఆధ్వర్యంలో వాటర్ ప్లాంట్ ఇంటింటికి సంతకాలు సేకరణ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ శాఖ కార్యదర్శి కృష్ణమూర్తి మాట్లాడుతూ.. దాదాపు 20వేల మంది ప్రజల దాహార్తిని తీర్చే వాటర్ ప్లాంట్ బుజబుజ నెల్లూరులో నిరుపయోగంగా ఉన్నది. మరమ్మత్తులు చేయక దాదాపు నాలుగు కోట్ల విలువ చేసే ప్లాంట్ తుప్పు పట్టింది. అధికారులకు ఎన్నిసార్లు ఎన్నిసార్లు విన్నవించిన స్పందించలేదు. నెల్లూరు నగర శివారు ప్రాంతమైన బుజబుజ నెల్లూరు నందు ఎక్కువ మంది పేద ప్రజలు నివసించే ప్రాంతం ఇక్కడ మంచినీటి కోసం ఒక్కో కుటుంబం 1000 రూపాయలు పైనే ఖర్చు చేయాల్సిన పరిస్థితి వస్తుంది. ఇక్కడ ఉన్న వాటర్ ప్లాంట్‌ను రియల్ ఎస్టేట్ కింద మార్చి, అమ్మాలి అనే ప్రయత్నం చేస్తున్నారు. ప్రజల యొక్క దాహార్తిని తీర్చే వాటర్ ప్లాంట్‌ను వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. లేదంటే పెద్ద ఎత్తున స్థానిక ప్రజలను కలుపుకొని ఆందోళన చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో నెల్లూరు రూరల్ సిపిఎం కార్యదర్శి కొండ ప్రసాద్, 25 డివిజన్ సీనియర్ నాయకులు సోమవరపు వెంకయ్య, ఏ.తిరుపాల్, యు.శ్రీనివాసులు, బాలకృష్ణ, ఆదాం, సుమంత్, గంగాధర్, పెంచలయ్య, ఈశ్వరయ్య, భార్గవ, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# ఏచూరి ఆశయ సాధనకు కృషి చేయడం : సీపీఎం



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** మార్క్సిస్టు మేధావి సిపిఎం అఖిలభారత పూర్వ కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి సభను సిపిఎం నెల్లూరు రూరల్ మండల కమిటీ ఆధ్వర్యంలో నెల్లూరు రూరల్ మండలంలోని సౌత్ మోపూరు గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న సిపిఎం సీనియర్ నాయకులు కామ్రేడ్ చంద్ర రాజగోపాల్ మాట్లాడుతూ.. నేడు కేంద్రంలోని పాలక ప్రభుత్వం రాజ్యాంగానికి మూల స్తంభాలైన ప్రజాస్వామ్యం, లౌకిక, ప్రజాతంత్ర పెడలరిజం లకు తూట్లు పొడుస్తూ రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేయాలని చూస్తున్నారని, రాష్ట్రాల హక్కులను హరించి వేస్తున్న రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం మాట్లాడకపోవడం దారుణమని అన్నారు. కామ్రేడ్ ఏచూరి అనేక సందర్భాలలో రాజ్యాంగ ఔన్నత్యాన్ని పరిరక్షించుకునేందు కోసం పార్లమెంట్‌లోను బయటా మాట్లాడే వారని, అలాగే ఇండియా బ్లాక్ లోని పార్టీలను సమన్వయపరిచేందుకు గట్టి కృషి కొనసాగించార ని అన్నారు. సిపిఎం సీనియర్ నాయకులు పొ ట్టే పాలెం చంద్రమౌళి, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఆలూరు తిరుపాలు, మండల కార్యదర్శి పూడిపర్తి జనార్ధనలు మాట్లాడుతూ.. లౌకిక విలువల కోసం కడవరకు పోరాడిన మహనీయుడిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నెల్లూరు రూరల్ మండల కమిటీ సభ్యులు ముత్యాల నాగయ్య, జానా లక్ష్మీప్రసాద్, పర్చూరు ప్రభాకర్, అట్లా అనిల్, పాధర్తి మస్తానయ్య, శ్రీపతి వెంకయ్య, బాలు ఆదిశేషయ్య, పల్లవరపు చెంచయ్య, పల్లవరపు సుబ్రహ్మణ్యం, పాదర్తి మస్తాన్, అచ్చి అనంతయ్య, గడ్డం వెంకటేశ్వర్లు, గుడి రవీంద్ర, ఎన్వీ రమణయ్య, పాధర్తి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఏఎంసీ చైర్మన్ అలేఖ్యకు సత్కారం



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి ఏఎంసీ చైర్మన్గా పదవీ బాధ్యతలు చేపట్టిన పోతుగంటి అలేఖ్యను శుక్రవారం వారి ఛాంబర్ కార్యాలయంలో ఫర్టిలైజర్ పెస్టిసైడ్ సీట్ అసోసియేషన్ సభ్యులు ఘనంగా సెలవుతో సత్కరించి బుకేని అందించారు. శుభాకాంక్షలు తెలిపారు. కావలి ఏఎంసీ చరిత్రలో తొలి మహిళా చైర్పర్సన్ వారు బాధ్యతలు చేపట్టడం శుభపరిణాలమని వారు తెలిపారు. అలాగే మాట్లాడుతూ.. వారి తండ్రి కీర్తిశేషులు గ్రంధి యానాదిశెట్టి కావలి పట్టడానికి ఎంతో సుపరిచితులని వారు చేసిన సేవలు ఈరోజు కూడా ప్రజల గుండెల్లో నిలిచిపోయాయని, వారి అడుగుజాడల్లో వారి కుమార్తె నడుస్తుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోతుగంటి శ్రీకాంత్ కూడా ఉన్నారు.

## కరీం సాహెబ్ పార్ధీవ దేహానికి నివాళి : ఆనం



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ మండలంలోని ములుముడి గ్రామ వైసిపి నాయకులు కరీం సాహెబ్ పార్ధీవ దేహానికి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు రూరల్ నియోజకవర్గ సమన్వయకర్త ఆనం విజయకుమార్‌రెడ్డి నివాళులర్పించడం జరిగింది. అనంతరం వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని భగవంతుడు ప్రసాదించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు చెవిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ములుముడి గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## దామిశెట్టి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో ఇటీవల దామిశెట్టి శ్రీనివాస నాయుడు మరణించడం తెలిసినదే, విషయం తెలుసుకున్న ప్రకాశం జిల్లా సంతనూతలపాడు మాజీ ఎమ్మెల్యే టిజేఆర్ సుధాకర్ బాబు శుక్రవారం శుక్రవారం దామిశెట్టి సుధీర్ సుధీర్ నాయుడు గృహానికి వచ్చి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం మరణానికి గల కారణాలు వారిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం పీజేఆర్ మాట్లాడుతూ, దామిశెట్టి శ్రీనివాస్ నాయుడుతో డిబిఎస్ కళాశాల స్థాపించి విద్యారంగంలో ఎన్నో సేవలు అందించారని అలాగే రాజకీయంగా అనేక ఉన్నత పదవులు ఈ కుటుంబంలో ప్రతి ఒక్కరు అధిరోహించారని వారు అధికారంలో ఉన్నప్పుడు ఆ పదవులకే వన్నెతెచ్చిన వ్యక్తి అని తెలిపారు. సుధీర్ కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని ప్రసాదించాలని ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో డిబిఎస్ ఇంజనీరింగ్ కళాశాల కరస్పాండెంట్ దామిశెట్టి సుదీర్ నాయుడు డిబిఎస్. ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ దాంశెట్టి మల్లికార్జునరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ పివి రావు తదితరులు ఉన్నారు.

# ఆర్టీసీ బస్టాండ్ ప్రయాణికులకు కుర్చీల వితరణ



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు మండల కేంద్రంలోని ఏపీఎస్ఆర్టీసీ బస్టాండులో ప్రయాణికులు విశ్రాంతి తీసుకునేందుకు, బస్సు వచ్చేంత వరకు వేచి ఉండే విధంగా అందుకు తగినట్లుగా కుర్చీలు అవసరమని భావించి ఏపీఎస్ఆర్టీసీ రీజనల్ చైర్మన్ సన్నపరెడ్డి సురేష్‌రెడ్డి విజ్ఞప్తి మేరకు వింజమూరుకు చెందిన ధరణి సేవా సమితి ఆధ్వర్యంలో కీర్తిశేషులు యల్లాల చిన్న వెంకటరెడ్డి-పుల్లమ్మ జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు దాదాపు 25 వేల రూపాయల విలువైన 9 సీటర్ కుర్చీలను వితరణ చేశారు ఈ సందర్భంగా ఏపీఎస్ఆర్టీసీ ఉదయగిరి డిపో ఇన్‌చార్జ్ మేనేజర్ శివ కేశవ యాదవ్ మాట్లాడుతూ.. వింజమూరులోని ఆర్టీసీ బస్టాండ్‌కు ప్రయాణికుల ఆదరణ ఎక్కువగా ఉందని రీజనల్ చైర్మన్ సూచనలు, సలహాలు మేరకు ఈ మధ్యనే ఫ్యాన్లు కూడా బిగించడం జరిగిందని అదేవిధంగా గతంలో ఆర్టీసీ బస్టాండ్‌కు రహదారితో కలిపి దాదాపు రెండు ఎకరాల స్థలాన్ని విరాళంగా అందజేసిన యల్లాల కుటుంబీకులే నేడు ప్రయాణికుల సౌకర్యార్థం కుర్చీలను వితరణ చేయటం అభినందించదగ్గ విషయమని ఆర్టీసీ తరపున వారి కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు. ధరణి సేవా సమితి ప్రతినిధి యల్లాల రఘురామిరెడ్డి మాట్లాడుతూ.. ఆగస్టు 14, వింజమూరు ఏపీఎస్ ఆర్టీసీ బస్టాండ్‌ను పరిశీలించిన రీజనల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి ప్రయాణికుల సౌకర్యార్థం విలువైన సూచనలు, సలహాలు అందజేశారని ప్రయాణికులకు మెరుగైన వసతులు కల్పించడంలో భాగంగా నేడు తమ ధరణి సేవా సమితి తరపున తమ తల్లిదండ్రులు యల్లాల చిన్న వెంకటరెడ్డి -పుల్లమ్మ జ్ఞాపకార్థం ఈ కుర్చీలను వితరణ చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ అసిస్టెంట్ ఇంజనీర్ సుభాషణం, ఉదయగిరి ఎటిసి నాగభూషణం, యల్లాల రమణారెడ్డి, తిప్పిరెడ్డి రమేష్, రేవునూరు చిన్నబయ్య, బయపరెడ్డి శివకుమార్ రెడ్డి మొదలగు వారు పాల్గొన్నారు.

# హౌసింగ్ విజిలెన్స్ విచారణలో బీజేపీ నేత మిడతల రమేష్



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** నాసిరకం గృహ నిర్మాణాలు.. స్టీలు సిమెంటు దుర్వినియోగం.. అధిక పేమెంట్లు చెల్లించడం అంశాలపై విజిలెన్స్ విచారణ నెల్లూరు హౌసింగ్ పీడీ కార్యాలయంలో జరిగింది. ఏపీ స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ జనరల్ మేనేజర్ విచారణ అధికారిగా పాల్గొన్నారు. విచారణలో బిజెపి నేత రమేష్ వ్రాతపూర్వక స్టేట్మెంట్లు అధికారులు నమోదు చేసుకున్నారు. ప్రభుత్వం జారీ చేసిన సాంకేతిక ప్రమాణాలు పాటించలేదు. వెంకటేశ్వరపురం లేఅవుట్‌లో లూస్ సాయిల్‌లో నిర్మాణాలు చేపట్టవద్దని 2022లో ప్రభుత్వం దృష్టికి తీసుకు వచ్చాము. వాస్తవాలకు విరుద్ధంగా 7 లేఔట్‌లో నిర్మించిన గృహాలలో పగుళ్లు ఏర్పడ్డాయి. విజిలెన్స్ అధికారులు సైతం సగాటికి పైగా గృహాలు నివాస యోగ్యం కాదని నిర్ధారించారు. వ్యక్తిగత ప్రతిష్టకు పోయి కోట్ల రూపాయలను నిరుపయోగంగా మార్చిన అధికారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని, ఆ అధికారుల నుండి ప్రభుత్వం నష్టపోయిన నగదును రికవరీ చేయాలని రమేష్ వ్రాతపూర్వకంగా కోరారు. నెల్లూరు సిటీ లేఔట్‌లో 57పాత గృహాలకు బిల్లులు చెల్లించారు. కొండ్లపూడి లేఅవుట్ లోని 29 38 గృహాలను ఒకే అధికారి ఒకే కాంట్రాక్టర్ ముందస్తు అవగాహనతో ఇరువురు లాభపడేలా నిర్మాణాలు చేపట్టారు. లబ్ధిదారులకు అసంపూర్ణ గృహాలు మిగిల్చారు. అందుకు బాధ్యులపై చర్యలు తీసుకోవాలని రమేష్ తమ స్టేట్మెంట్లో కోరారు. అవినీతి అక్రమాలపై చేసిన స్టేట్మెంట్ను ధ్రువీకరిస్తూ బిజెపి రాష్ట్ర నాయకులు పోట్లూరి శ్రీనివాసులు సాక్షి సంతకం చేశారు.

# ప్రభుత్వ స్థలంలోని నర్సరీని తొలగించాలి



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు పంచాయతీ పరిధిలోని జీబీకేఆర్ ఎస్టి కాలనీ సమీపంలో 40 సెంట్లు ప్రభుత్వ భూమిని ఆక్రమించినర్సరీని ఏర్పాటు చేశారని దానిని వెంటనే తొలగించాలని జడ్పిటిసి సభ్యులు గణపం బాలకృష్ణారెడ్డి సీనియర్ నాయకులు గువ్వల కృష్ణారెడ్డిలు ఆర్డీవో దృష్టికి తీసుకెళ్లారు. శుక్రవారం కావలి ఆర్డీవో వంశీకృష్ణ వింజమూరుకు విచ్చేసిన సందర్భంగా వారు మండలంలో విలువైన ప్రభుత్వ భూములన్నీ కబ్జా కోరల్లో చిక్కుకొని ఉన్నాయని వాటిని వెంటనే గుర్తించి ప్రభుత్వ సాధీనం చేసుకోవాలని కోరారు. నేషనల్ హైవే 167బీజీ ఏర్పాటు తర్వాత రోడ్డుకు ఇరువైపులా ఉండే భూములకు అత్యంత విలువ పెరిగిందని రానున్న రోజుల్లో భూమి విలువ మరింత పెరిగే అవకాశం ఉండడంతో కొందరు ఆక్రమణదారులు ఎస్టీలను ముందు పెట్టి ప్రభుత్వ భూమిని కాజేయాలని చూస్తు న్నారని వారన్నారు. అంతేకాకుండా ఎస్టీలకు గతంలో వారి నివాసాల సమీపంలో వ్యవసాయ భూమిని ప్రభుత్వం మంజూరు చేసిందని కానీ వారు వినియోగించుకోకపోవడంతో వింజమూరు పట్టణ అభివృద్ధిలో భాగంగా అప్పటి అధికారులు భూములను స్వాధీన పరుచుకుని వారికి మండలంలోని రాగిపాడు పంచాయతీ పరిధిలో భూములు ఇచ్చారని మరలా తిరిగి ఈ భూములు కూడా మావే అంటు కొంతమంది నాయకుల ప్రోత్బలంతో ఇటీవల కాలంలో దీర్ఘకాలిక పంటలైన మామిడి జామ జామాయిల్ వేశారని ఆర్డీవో దృష్టికి తీసుకెళ్లారు. ఇటీవల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ వారు 94 ఎకరాల 37 సెంట్లు అప్పగించారని కేవలం కొంతమంది నాయకులు ఎస్టీ కాలనీ వారిని అడ్డుపెట్టుకొని ఆ భూములను కాజేయాలని ఉద్దేశంతో ఉన్నారని వారు తెలిపారు దీనికి స్పందించిన ఆర్డీవో ఎట్టి పరిస్థితుల్లో అర్బన్ డెవలప్మెంట్ వారికి మండలంలో కేటాయించిన భూములను రెవెన్యూ వ్యవస్థ అప్పగిస్తుందని ఆయన తెలిపారు.

## ఒకరి రక్తదానం మరో ముగ్గురుకి ప్రాణదానం




**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** వివిధ రకాలైన అనారోగ్యలతో బాధపడుతు ప్రాణాపాయ స్థితి లో ఉన్న బాధిత రోగులకు మానవత దృక్పథంతో మనం స్వచ్ఛందంగా అందించే రక్తదానం ప్రాణదానంతో సమానమని పవర్ యూత్ స్వచ్ఛంద సేవా సొసైటీ వ్యవస్థాపకులు కోగిలి రమేష్ రాజు పేర్కొన్నారు. నగరంలోని ఒక ప్రైవేట్ హాస్పిటల్ నందు రక్తహీనతతో బాధపడుతున్న మహిళకి అవసరమైన రక్తాన్ని పవర్ యూత్ స్వచ్ఛంద సేవ సొసైటీ సభ్యుడు మన్నెపల్లి వెంకట రాజేష్ లైవ్‌లో స్వచ్ఛందంగా అందించారు. ఈ సందర్భంగా సొసైటీ వ్యవస్థాపకులు కోగిలి రమేష్ రాజు మాట్లాడుతూ.. రక్తహీనతతో బాధపడుతున్న మహిళకి ఓ పాజిటివ్ అవసరం అని వైద్యులు సూచించటంతో పవర్ యూత్ స్వచ్ఛంద సేవ సొసైటీ టీమ్ ఓ పాజిటివ్ రక్తాన్ని అందించడం జరిగింది. అలాగే బాధిత కుటుంబ సభ్యులు పవర్ యూత్ స్వచ్ఛంద సేవ సొసైటీ టీమ్ కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం సమాజంలో ప్రతి ఒక్కరు కూడా రక్తదానం చేసి ప్రాణదాతగా నిలవాలని పవర్ యూత్ స్వచ్ఛంద సేవ సొసైటీ టీమ్ ఆకాంక్షించారు.

## ప్రధాని మోడీకి పాలాభిషేకం..



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** నెల్లూరు పోస్ట్ ఆఫీస్ సెంటర్లో బీజేపీ నేతలు నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. విలాసవంతమైన వస్తువులు మినహా అన్ని వస్తువులపై కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ తగ్గించింది. గణనీయంగా జీఎస్టీ స్లాపులు తగ్గించి నందు వలన సామాన్య మానవునికి నిత్యవసర వస్తువుల ధరలన్నీ అందుబాటులోకి వచ్చాయి. ఈనెల 22 నుండి నూతన జిఎస్టి విధానం వలన వస్తువులపై ధరలు దిగిరానున్నాయి. ఈ సందర్భం పురస్కరించుకొని మూలపేట మండల బిజెపి ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కందికట్ల రాజేశ్వరమ్మ, పొట్లూరి శ్రీనివాసులు, మిడతల రమేష్, పద్మావతి, చిట్టిబాబు., టి.శ్రీనివాసులు, కృష్ణ, ప్రభాకర్, ముజిబ్, కాసా శ్రీనివాసులు పల్నాటి సూర్యనారాయణ బుధవరపు బాలాజీ.నరాల సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా శ్రీ వరసిద్ధి వినాయక

## స్వామి వారి కుంభాభిషేకం



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** స్థానిక ట్రంకు రోడ్డు శివాజీ సెంటర్ నందు వేంచేసియున్న శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థాన వార్షిక కుంభాభిషేకం ఆలయ నిర్వాహకులైన శివాజీ సెంటర్ మిత్రమండలి ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా జరిగింది. తొలుత స్వామి వారికి పంచామృతాభిషేకాలు, గణపతి హోమం, రుద్రహోమం, మహాపూర్ణాహుతి, సహస్రనామార్చనలు జరిగింది. తదుపరి కలిశాలను మహా హారతి పూజలు నిర్వహించి శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారికి ఆలయ శిఖరం పై ప్రోక్షణ నిర్వహించారు. ఈ కార్యక్రమం ఆలయ నిర్వహకులు పిట్టి సత్య నాగేశ్వరరావు యాదవ్, కేవీ సుబ్రమణ్యం, బిఎస్ రంగరాజన్, ఆలిమిలి శ్రీహరి, పేటేటి భాస్కరరావు, బాలసుబ్రమణ్యం, మధుసూదన్, పర్యవేక్షణలో ఆలయ అర్చకులు వైద్యుల సతీష్ శర్మ ఘనంగా నిర్వహించారు. తదుపరి భక్తులందరికీ స్వామివారి తీర్థ హోమ ప్రసాదాలను, అన్న ప్రసాదం వినియోగం జరిగింది.

# భీమవరంలో యూరియా వాడకంపై అవగాహన

**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మర్రిపాడు మండలంలోని భీమవరం గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఏఈఓ వెంకటేశ్, వీఏఏ వెంకటేశ్వర్లు పకృతి వ్యవసాయం యూనిట్ ఇన్చార్జి బాలకిషోర్ పంటలకు యూరియా వాడకంపై రైతులకి శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యూరియా ఎక్కువ మోతాదులో వాడడం ద్వారా నత్రజని శాతం అధికమవడం వల్ల చౌడు భూమి మారే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని క్రమంగా నేల మొద్దు బారడంతోపాటు పంటల దిగుబడి కూడా తగ్గుతుంది దీనివల్ల రైతులు ఎక్కువ శాతం నష్టపోయే అవకాశం ఉందని అన్నారు. అదేవిధంగా కార్యక్రమంలో పకృతి వ్యవసాయం యూనిట్ ఇన్చార్జి బాలకిషోర్ మాట్లాడుతూ.. యూరియా బదులుగా ప్రధాన పంటకు ముందు పిఎండిఎస్ విత్తనాలు తొలకరి వర్షాలకు ముందు అంటే ప్రధాన పంటకు ముందు 14 రకాల జిలుగులు, జనుములు, పిల్లిపెసర్లు, ఆవాలు, సజ్జలు, రాగులు, మొక్కజొన్న విత్తనాలు, మొదలైన విత్తనాలను వేసుకోవడం ద్వారా నేలలో కర్బన శాతం పెరగడమే కాకుండా, వివిధ రకాల వేరు వ్యవస్థల ద్వారా భూమి బాగా గుల్లబారుతుంది తద్వారా ప్రధాన పంటకు వాడే ఎరువులు మోతాదు తగ్గి పిండి మందుల శాతం సగానికి పైగా తగ్గి రైతులకు అధిక దిగుబడులు సాధించవచ్చు కనుక ప్రతి ఒక్క రైతు పై తెలిపిన పద్ధతులు పాటించాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఖాదర్ పూర్ ఐసిఆర్‌పి నవ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# డెంగ్యూ, మలేరియా వ్యాధిపై అవగాహన



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో భాగంగా నెల్లూరు నగరం నందు సుభేదార్ పేట పట్టణ ఆరోగ్యకేంద్రం పరిధిలోని 48/3 వార్డ్, రామాలయం స్ట్రీట్ పట్టణ ఆరోగ్య పరిధిలోని చింతా రెడ్డిపాలెం సచివాలయం 12/2 వార్డు నందు నందు డెంగ్యూ, మలేరియా వ్యాధిపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. శుక్రవారం ఫ్రైడే డ్రైడేను పురస్కరించుకుని సహాయ మలేరియా అధికారి వి.నాగార్జునరావు మాట్లాడుతూ.. కీటక జనిత వ్యాధుల నియంత్రణ నివారణలో భాగంగా వ్యక్తిగత శుభ్రత, పరిసరాల పరిశుభ్రత గురించి ఆ ప్రాంత ప్రజలకు వివరించారు. రామాలయం వీధి పట్టణ ఆరోగ్య కేంద్ర ల్యాబ్, రికార్డులను, ఇంటి ఇంటి సర్వేను పరిశీలించారు. ప్రస్తుతం వర్షాలు పడుతున్న దృష్ట్యా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలు జాగ్రత్త వహించాలని ఇంటి పరిసరాలలో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు రిజర్వ్ సబ్ యూనిట్ అధికారి ఓ.జయరామ్, నెల్లూరు అర్బన్ సబ్ యూనిట్ అధికారి ఈ.శ్యాంసన్ బాబు సంబంధిత హెల్త్ అసిస్టెంట్లు ఎస్.కె సుభాని, బి.అనిల్ కుమార్, వార్డ్ హెల్త్ సెక్రెటరీలు ఎస్.కె. అక్తరున్నీసా, టి.హైమావతి, ఆశలు పద్మావతి కె.వెంకటరమణమ్మ, డి.సుపోరా తదితరులు పాల్గొన్నారు.

# హిందీభాష అత్యంత ఆవశ్యకం.. ప్రయోజనకరం





**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** హిందీభాష అందరికి ఆవశ్యకం, అత్యంత ప్రయోజనకరమని నెల్లూరు రూరల్‌మండల విద్యాశాఖాధికారి సయ్యద్ అబ్దుల్‌హమీద్ పేర్కొన్నారు. ఆత్మకూరుకు చెందిన పార్లపల్లి నాగేశ్వరమ్మ నెల్లూరు నవాబ్‌పేటలోని మున్సిపల్ హైస్కూల్లో హిందీపండిట్‌గా పనిచేస్తున్నారు. నాగేశ్వరమ్మ, మరో హిందీ పండిట్ ఎస్.మంజులల ఆధ్వర్యంలో శుక్రవారం హిందీభాషా దినోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు బాలబ్రహ్మాచారి, ఎంఇవో హమీద్‌లు అతిధులుగా పాల్గొన్నారు. హిందీ నేర్చుకోవాల్సిన అవసరం గురించి హమీద్ విద్యార్థులకు వివరించారు. నాగేశ్వరమ్మ మాట్లాడుతూ జాతీయసమైఖ్యతను పెంచడంలో హిందీ ప్రాధాన్యత కీలకమైందని పేర్కొన్నారు. హిందీ పండిట్ మంజుల మాట్లాడుతూ.. హిందీ సరళభాష, సంస్కృతికి సంబంధించిన భాష అని పేర్కొన్నారు. హెడ్మాస్టర్ బాలబ్రహ్మాచారి మాట్లాడుతూ.. విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్, పద్యాలు, ఊహలు తదితర పోటీలను సమర్ధవంతంగా నిర్వహించిన హిందీపండిట్‌లు నాగేశ్వరమ్మ, మంజూలలను అభినందించారు. ఈపోటీల్లో విజేతలైన 70మందికి బహుమతీప్రధానం గావించారు. పాఠశాల ఉపాధ్యాయులు ఎం.సి. అచ్చయ్య, కమల, తిరుపాల్‌రాజు, ఖాదర్‌బాషా, జాఫర్, నాగలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు. వారంతా ఎంఇవో హమీద్‌ను ఘనంగా సన్మానించారు.



# ప్రతిరోజు లార్వా సర్వే చేయాలి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నగరంలోని ప్రతి ప్రాంతంలో ప్రతిరోజు లార్వా సర్వేని చెయ్యాలని జిల్లా మలేరియా నివారణ అధికారిణి హుసేనమ్మ తెలిపారు. శుక్రవారం యూకో నగర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఆకుతోట సచివాలయం పరిధిలో లార్వా సర్వే, ఫీవర్ సర్వే, ఫ్రైడే డ్రై డే కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రతి ఆశా కార్యకర్త తప్పనిసరిగా వారికి కేటాయించిన ఇండ్లను 6 రోజులకు విభజించి ప్రతి రోజూ లార్వా సర్వే చేయాలని, లార్వా సర్వే చేసిన ఇండ్లలో జిల్లా, రాష్ట్ర స్థాయి అధికారులు వచ్చినప్పుడు లార్వా ను దొరకకుండా శ్రద్ధతో ప్రతి ఇంటి పరిసరాలను గమనించాలని, ఫ్రైడే డ్రైడే పట్ల ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని, కాలువలను శుభ్రపరచాలని సచివాలయం శానిటేషన్ సెక్రెటరీకి తెలియచేయాలని, క్షేత్ర స్థాయిలో ఎంపిహెచ్ఎ (మగ), ఆరోగ్య కార్యదర్శి తప్పనిసరిగా రక్త పూతలను తీసి ల్యాబ్‌కు ప్రతి బుధవారం, ప్రతి శనివారం ఇవ్వాలని, లార్వా సర్వే, ఫీవర్ సర్వే, ఎంఎఫ్-2, టూర్ డైరీ రిజిస్టర్‌లను ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మస్తాన్, నూర్జహాన్, ఆశా కార్యకర్తలు సుజిత, రుబీన, పట్టణ మలేరియా విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

## వేదగిరిపై గోశాలలోని గోవులను పరిరక్షించిన ఈఓ



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ మండలం నరసింహకొండపై వేంచేసియున్న వేదగిరి లక్ష్మి నరసింహస్వామి వారి దేవస్థానంలో శుక్రవారం దేవస్థానంలోని గోశాలలో 3 నెలల లేగ ఆవుదూడ జ్వరంతో ఇన్ఫెక్షన్ వచ్చినందున వెంటనే కార్యనిర్వహణాధికారి వేమూరి గోపి 1962 నెంబరుకి ఫోన్ చేయగా వెంటనే పశు సంవర్ధక శాఖ నుంచి పశువుల డాక్టరు వాగ్దేవి, పారావెట్ అపర్ణ బృందం సదరు ఆవు దూడలకు సకాలంలో వైద్య చికిత్స అందించారు. నరసింహ కొండ క్రింద ఉన్న గోశాలలోని ఇతర గోవులను కూడా పరీక్షించారు. తదుపరి కొండపైన పూజల కొరకు ఉన్న ఆవు, దూడలను కూడా పరీక్షించారు. ప్రస్తుతము ఆరోగ్యము సరిగాలేని రెండు లేగ దూడలను ఒక వారం రోజులు మంద నుంచి వేరుచేసి వుంచి వైద్యం అందిస్తున్నారు. ఆవు దూడలకు సకాలంలో స్పందించి వైద్యం అందించిన డాక్టర్ల బృందంకు, పశుసంవర్ధక శాఖవారికి ఈఓ ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే ప్రజలందరూ పశువుల సంరక్షణకు 1962కి ఫోన్‌చేసి సేవలను వినియోగించుకోగలరని తెలిపారు.

## పుట్టినరోజు సందర్భంగా అన్నదానం



**కావలి, మేజన్‌న్యూస్ :** కావలి పట్టణ సూర్య దినపత్రిక ఆర్సి ఇన్‌చార్జ్ గర్రె వెంకటేశ్వర్లు కుమారుని పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం కావలి పలు కోడలి ప్రాంతాల్లో పేదలకు బిర్యానీ ప్యాకెట్లు అందజేశారు. ప్రతి సంవత్సరం ఇదే విధంగా పుట్టినరోజు సందర్భంగా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. పాత్రికేయులు మాట్లాడుతూ.. పుట్టినరోజు సందర్భంగా దేవుడు ఆ బిడ్డకి ఆయురారోగ్యాలు, అష్ట ఐశ్వర్యాలు ప్రసాదించాలని రానున్న రోజుల్లో పేదలకు అనేక సేవా కార్యక్రమాలు అందించేందుకు భగవంతుడు శక్తిని ఇవ్వాలని వారు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు స్నేహితులు పాల్గొన్నారు.

# ఆత్మకూరు పట్టణంలో తీవ్రంగా గోమాతల బెడద





**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలో గోమాతల బెడద తీవ్రంగా ఉంటూ అందరికీ ఇబ్బందికరంగా, అసౌకర్యంగా ఉంటోంది. పట్టణంలో ఎక్కడ చూసినా గుంపులుగా ఆవులు ఉంటున్నాయి. ప్రధానరహదారిపై ఎక్కడబడితే అక్కడే ఆవులు అధికంగా ఉంటూ వాహనాల ట్రాఫిక్‌కు తరచూ అంతరాయంగా ఉండడంతో పాటు పాదచారులు భయాందోళనకు గురవుతుంటారు. ద్విచక్రవాహనాకారులు కూడా ఆవుల వలన ఇబ్బందిపడుతుంటారు. స్కూళ్ళకెళ్ళే విద్యార్థులు ఆవులను చూసి ఆందోళన చెందుతుంటారు. కొన్ని ఆవులు దుకాణాల్లో దూరి పలు వస్తువులను లాగేస్తుంటాయి. ద్విచక్రవాహనాలకు ఏదేని లగేజి తగిలించి ఏమాత్రం ఆదమరిచినా ఆవులు లాగి పడేస్తుంటాయి. అనేక వస్తువులు, కూరగాయలు, పండ్లు తదితరాలను లాగిపడేస్తుండడంతో అవి పనికిరాకుండా పోతున్నాయి. కొందరు యజమానులు ఈ ఆవులను ఇళ్ళవద్ద ఉంచకుండా వదిలేస్తున్నందున అవి పట్టణమంతా కలియదిరుగుతూ ప్రధానరహదారిపై రోడ్డుమధ్యలో తిష్టవేస్తూ ఇబ్బందికరంగా ఉంటోంది. ఆత్మకూరులో కోతులు, కుక్కల బెడదతోపాటు ఆవుల బెడద కూడా తీవ్రంగా ఉందని, అత్యంత అసౌకర్యంగా, ఆందోళనకరంగా ఉంటుందని సర్వత్రా వ్యాఖ్యానిస్తున్నారు. మున్సిపల్ అధికారులు స్పందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# ధాన్యం దిగుబడులు ఆశాజనం.. ధరలు నిరాశామయం

● వర్షం భయం ● కుదేలవుతున్న రైతాంగం

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు ప్రాంతంలో ఎడగారు వరిపైరు సాగు బాగుండడంతోపాటు దిగుబడులు అత్యంత ఆశాజనకంగా ఉండగా ధరలు అత్యంత నిరాశామయంగా ఉన్నాయని, ఈదెబ్బతో రైతాంగం కుదేలవుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఆత్మకూరు మండలంలో పరిశీలిస్తుంటే ఈసీజన్‌లో వరి సాగుచేసిన రైతులు తమ దిగుబడుల పట్ల అత్యంత సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. మరో వారంరోజుల్లో వరికోతలు ఆరంభం కానున్నాయి. అక్కడక్కడా కొందరు మాత్రం వరికోశారు. అయితే గత సీజన్‌లో ఎకరాకు రెండుపుట్లు వంతున సగటున దిగుబడి రాగా ఈదపా రెట్టింపుగా ఎకరాకు నాలుగుపుట్లు వంతున రాలనున్నాయని చెబుతున్నారు. ఎక్కడ చూసినా దిగుబడుల పట్ల అత్యంత సంతృప్తి వ్యక్తం చేస్తుండగా అమ్మబోతే అడవి, కొనబోతే కొరివి చందంగా బియ్యం ధరలు ఆకాశంలో ఉన్నా పండించే వరిధాన్యానికి మాత్రం తగిన గిట్టుబాటు ధరలు లభించడం లేదని వాపోతున్నారు. ఇప్పటికే ప్రభుత్వం వరి ధాన్యం ధర పుట్టి ఏగ్రేడ్ రకానికి 19700రూపాయలుగా, సాధారణ రకానికి 18750రూపాయలుగా నిర్ణయించింది. అయితే గత సీజన్ అనుభవాలతో ఈదపా కూడా ప్రభుత్వం కొనుగోలు చేసే పరిస్థితి లేదని భావిస్తున్నారు. ఇప్పటివరకు మార్కెట్లో పుట్టి ధాన్యం ధర 13వేల రూపాయలుగా ఉంది. ప్రభుత్వ పరంగా ఇప్పటివరకు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయలేదు. గిట్టుబాటు ధరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్న ఆశలు ఆవిరవుతున్నాయని చెబుతున్నారు. ఈపరిస్థితి చూస్తుంటే దళారులద్వారా ప్రవేటు వ్యాపారులకు 13వేలకే అమ్ముకునే పరిస్థితి కన్పిస్తుందని , ఓవైపు నిత్యం ఆకాశం మేఘావృతమవుతూ వర్షం కురిసే పరిస్తితి కన్పిస్తోంది. కోత దశలో పైరు ఉండగా ఒక వర్షం కురిస్తే తీవ్రంగా రైతులు నష్టపోయే పరిస్థితి ఏర్పడుతుందని వాపోతున్నారు. ఆత్మకూరు మండలంలో పరిశీలిస్తే ఈ సీజన్‌లో 4200ఎకరాల్లో వరి సాగుచేశారు. వర్షంకురిస్తే 13వేలకు కూడా వ్యాపారులు కొంటారా అనే సందేహం వ్యక్తమవుతోంది. ధాన్యం తాము కొంటాం, మద్దతుధర ఇస్తాం అని పలికే ప్రభుత్వం ఇప్పటివరకు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించకపోగా ఒక వేళ ప్రారంభించినా మద్దతుధరలకు కొనుగోలు చేస్తారా అనే సందేహం కూడా రైతన్నలను వెంటాడుతోంది. దిగుబడులు ఈదపా ఆశాజనకంగా ఉన్నా ధరల పరిస్థితి అత్యంత నిరాశాజనకంగా ఉందని, రెట్టింపుగా ధాన్యం దిగుబడి అయినా ధరలు చూస్తుంటే తీవ్రంగా నష్టపోయేలా ఉన్నామని పలువురు రైతులు ఆవేదనతో చెబుతున్నారు. మరి పాలకులు వెంటనే స్పందించి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి మద్దతుధరకు కొనుగోలు చేసి వారు నష్టపోకుండా ఆదుకుంటారా లేదా వేచి చూడాల్సి ఉంది.

# విశ్వనాథ సత్యనారాయణ జయంతి వేడుకలు







**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరులో శుక్రవారం తెలుగుభారతి సేవాసమితి ఆధ్వర్యంలో కవిసామ్రాట్ విశ్వనాథసత్యనారాయణ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక మేధా ఆంగ్లమాధ్యమ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విశ్వనాథ సత్యనారాయణ చిత్రపటానికి అతిథులు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా విద్యార్థులకు పద్య, క్విజ్ పోటీలను నిర్వహించారు. విజేతలైన విద్యార్థులకు బహుమతులను అతిథుల చేతులమీదుగా అందజేశారు. విశ్వనాథ సత్యనారాయణ జీవిత విశేషాలను వారు విద్యార్థులకు వివరించారు. రామాయణ కల్పవృక్షం, వేయిపడగలు, తదితర అద్భుత రచనలు చేసిన విశ్వనాథసత్యనారాయణ జ్ఞానపీఠ్ అవార్డు అందుకున్నారని, ఆయన తెలుగుభాష ఔన్నత్యానికి విశేషంగా కృషిచేశారని వక్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుభారతిసేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఎస్.వి.చలమయ్య, గౌరవసల హాదారు సోమవరపు యానాదిరెడ్డి, సహాధ్యక్షులు కొల్లా వెంకటేశ్వర్లు, గౌరవాధ్యక్షులు ఎస్.వి. రమణయ్య, ఏ.గోవిందరెడ్డి, సభ్యులు వెలిశెట్టి నారాయణరావు, డి.రాఘవేంద్రరావు, పాఠశాల కరస్పాండెంట్ టి.సి.వి.సుబ్బయ్య, పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలకు సన్మానం



**కావలి, మేజర్‌న్యూస్ :** పట్టణంలో జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డులు పొందిన కావలి పట్టణ వాస్తవ్యులు ఉపాధ్యాయ సంఘం నాయకులు బి.మధుసూదన్ రావు, ఎం.రమణ కుమార్‌లను జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, జిల్లా అధికారులు నెల్లూరు పట్టణంలో టీచర్స్ డే సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన గ్రహీతలు అయిన ఉపాధ్యాయులను శుక్రవారం కావలి పట్టణంలో కసుమరుల వారి వీధిలో నున్న సాగర్ అసోసియేషన్ కార్యాలయంలో న్యాయవాది అభిసాగర్ ఆధ్వర్యంలో బి.మధుసూదనరావు, ఎం.రమణకుమార్ మిత్రులు శ్రేయోభిలాషుల మధ్య చిరు సత్కారాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి పరిషత్ పూర్వ కార్యకర్త సీనియర్ జర్నలిస్టు సిద్ధి జయప్రతాపరెడ్డి, ఉపాధ్యాయులు కామేశ్వరరావు, పసుపులేటి రమేష్, బ్యాంకు సిబ్బంది, సింగంశెట్టి పూర్ణ కుమార్, టైలర్ చాంద్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచాలి



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** పాఠశాలలో విద్యార్థులు సంఖ్యను పెంచాలని ఉదయగిరి మండల విద్యాశాఖ అధికారి తోట శ్రీనివాసులు పేర్కొన్నారు. శుక్రవారం ఆయన మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల అర్లపడియ హరిజనవాడ, అర్లపడియ ప్రాథమికోన్నత పాఠశాలలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అల్లపడియ హరిజనవాడ పాఠశాల నందు క్రమక్రమంగా విద్యార్థుల సంఖ్య తగ్గుతూ ఉండటంతో పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులతో, తల్లిదండ్రులతో మాట్లాడి పాఠశాల విద్యార్థుల సంఖ్య పెరిగే విధంగా కృషి చేశారు. తదుపరి ప్రాథమికోన్నత పాఠశాల అర్లపడియ పాఠశాలలోని విద్యార్థుల అభ్యసన పఠన సామర్థ్యాలను పరిశీలిస్తూ విద్యార్థుల సామర్థ్యాలు వారి తరగతి స్థాయి తగ్గట్టుగా ఉన్నవని విద్యార్థులు చాలా చురుకుగా అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇస్తున్నారని ప్రధానోపాధ్యాయులు అరవ సురేష్‌ని అభినందించారు. పాఠశాల పరిసరాలు, టాయిలెట్స్ ప్రభుత్వం వారు సరఫరా చేసిన పరిశుభ్రత పరికరాలు, కెమికల్స్ ప్రతిరోజు ఉపయోగిస్తూ పరిశుభ్రంగా ఉంచాలని ఆయాకు తెలియజేశారు. కుర్రపల్లి ప్రాథమిక పాఠశాలను ఎంఈఓ టి.వెంకటేశ్వర్లు తనిఖీ చేసి విద్యార్థుల పఠన సామర్థ్యాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అరవ సురేష్, ప్రధానోపాధ్యాయురాలు పి.ప్రవంతి తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సిబ్బందితో సమీక్ష సమావేశం



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరులోని తాసిల్దార్ కార్యాలయంలో శుక్రవారం కావలి ఆర్డిఓ వంశీకృష్ణ రెవెన్యూ సిబ్బంది విలేజ్ సర్వేయర్లతో రిసర్వే సమీక్ష సమావేశం నిర్వహించారు. ముందుగా మండలంలోని వివిధ గ్రామ పంచాయతీల పరిధిలో జరిగిన భూరీసర్వే చేపట్టవలసిన సర్వేపై నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ.. సాధారణ తనిఖీల్లో భాగంగా రావడం జరిగిందని రెవెన్యూ పరిధిలోని వివిధ అంశాలపై సమావేశంలో చర్చించామన్నారు. ముఖ్యంగా రీ సర్వే ఎలాంటి లోపాలు దొర్లకొండ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఎస్కే హమీద్ డిప్యూటీ తహసిల్దార్ ఓబయ్య వీఆర్వోలు సచివాలయ సర్వేయర్లు తదితరులున్నారు.

# మృతుల కుటుంబాలకు కంచి ట్రస్ట్ లక్ష ఆర్థికసాయం







**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరులో ఇటీవల మృతిచెందిన 10కుటుంబాలవారికి 10వేల రూపాయల వంతున ఒక లక్షరూపాయలను శ్రీ సాంబశివ చారిటబుల్‌ట్రస్ట్ చైర్మెన్ కంచి పరమేశ్వరరెడ్డి శుక్రవారం అందజేశారు. నిత్యాన్నదాతగా, అనేక సామాజిక సేవాకార్యక్రమాల ప్రదాతగా ఉన్న పరమేశ్వరరెడ్డి ఆత్మకూరులోని జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో తమ ట్రస్ట్ ఆధ్వర్యంలో రెండున్నర సంవత్సరాలక్రితం నిత్యాన్నదానాన్ని



ప్రారంభించి అందుకుగాను దాదాపు 65లక్షల రూపాయలతో అధునాతన భవనాన్ని కూడా నిర్మించి రోజుకు ఆరేడు వందలమందికి అన్నదానం అన్ని రకాల కూరలతో అత్యంత రుచికరంగా అందిస్తున్నారు. దాంతోపాటు ఆత్మకూరు పట్టణవాసుల ప్రయోజనార్థం ఒక శవయాత్రారథాన్ని తమ ట్రస్ట్ ద్వారా ఏర్పాటు చేశారు. ఐదు శవశీతలపేటికలను కూడా తమ ట్రస్ట్ ద్వారా సమకూర్చారు. ఆత్మకూరు మున్సిపల్ పరిధిలో ఎవరు మృతిచెందినా ఆ కుటుంబానికి మట్టిఖర్చులకోసం తమవంతుగా ట్రస్ట్ ద్వారా 10వేలరూపాయల వంతున ఆర్థికసాయమందిస్తున్నారు. టెన్త్‌లో ప్రతిభచూపి అధికమార్కులు సాధించిన విద్యార్థులకు 20వేలు, 15వేలు, 10వేలరూపాయల వంతున ప్రోత్సాహక నగదు పారితోషికాలను అందజేస్తున్నారు. ఉత్తమ ఉపాధ్యాయులను గౌరవిస్తూ వారిని సన్మానిస్తున్నారు. నిత్యం వేలాదిమంది ప్రయాణీకులు వేచి ఉండే ఆత్మకూరులోని మున్సిపల్ బస్టాండు, నెల్లూరుపాళెం కూడలివద్ద త్రాగునీరు లేక అందరూ అలమటిస్తుండగా గమనించిన కంచి పరమేశ్వరరెడ్డి సత్వరమే స్పందించి నిత్యంత వేలాదిమంది ప్రయాణీకులకు శీతలత్రాగునీటిని అందిస్తున్నారు. ఆత్మకూరులో ఇటీవల మృతిచెందిన 1వవార్డుకు చెందినకప్పలపుల్లమ్మ, దాసరి వెంకటేశ్వర్లు, 2వవార్డుకు చెందిన గాలి బెనర్జి, 3వవార్డుకు చెందిన షేక్ అబ్దుల్‌రవూఫ్, 5వవార్డుకు చెందిన పసుపులేటి మునుస్వామి, 11వవార్డుకు చెందిన కరటంపాటి కృష్ణయ్య, 15వవార్డుకు చెందిన షేక్ మస్తాన్‌బీ , రాల్లూరు లక్ష్మిదేవి, 16వవార్డుకు చెందిన షేక్ మస్తాన్, 19వవార్డుకు చెందిన షేక్ మహబూబున్నీసాల కుటుంబాలను పరమేశ్వరరెడ్డి పరామర్శించి ఆయా కుటుంబాలకు 10వేల రూపాయలవంతున లక్షరూపాయలను అందజేశారు. ఆయా కుటుంబాలకు తాను అండగా ఉంటానని కూడా ఆయన భరోసా ఇచ్చారు. మృతిచెందిన అనేక పేదకుటుంబాల వారికి కంచి అందజేస్తున్న ఆర్థికసాయం ఎంతో వెసులుబాటుగా ఉంది. ఆయన దయార్థ్ర హదయానికి అందరూ శతకోటి వందనాలు తెలుపుతున్నారు. ఇన్ని రకాలుగా సామాజికసేవలందిస్తున్న కంచి సేవలను సర్వత్రా కొనియాడుతూ ఆయనకు దైవబలం పెరగాలని, ఇంకా ఎన్నోరకాల సేవలు అందించాలని అందరూ ఆకాంక్షిస్తున్నారు. సాయమందుకున్న మృతుల కుటుంబాలవారు పరమేశ్వరరెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రతినిధులు కె.వి.శేషారెడ్డి, అచ్చోలు నారశింహారెడ్డి, మల్లవరపు జయేంద్రప్రసాద్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## చెరువులో వృక్షసంపదను నిర్లక్ష్యం చేయడం తగునా : రైతుసంఘం

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు చెరువులో అటవీశాఖ ఆధ్వర్యంలో పెంచిన నల్లతుమ్మ వృక్షసంపదను సంబంధిత అధికారులు అత్యంత నిర్ల క్ష్యం వహించారని, రాబడిని వృధా చేశారని ఆంధ్రప్రదేశ్ రైతుసంఘ ప్రధానకార్యదర్శి లక్కు కృష్ణప్రసాద్ విమర్శించారు. ఆయన జిల్లా కౌలురైతు సంఘ నాయకుడు గంటా లక్ష్మిపతి, మండల రైతుసంఘ అధ్యక్షుడు కృష్ణ ప్రసాద్‌లతో కలిసి ఆత్మకూరు చెరువును పరిశీలించారు. గతంలో అటవీ శాఖవారు చెరువులోతట్టు తుమ్మల మొక్కలు వేయడం, అవిపెరిగి పెద్దయి నా వాటిని గురించి పట్టించుకోనందున ఎండిపోవడంతోపాటు మట్టిగా మారుతున్న పరిస్థితిని వారు పరిశీలించారు. గతంలో చెరువుల్లో సామాజిక అటవీశాఖ ఆధ్వర్యంలో తుమ్మమొక్కలు నాటితే అవి పెరిగిపెద్దవయ్యాక వేలంద్వారా విక్రయించి తద్వారా వచ్చే రాబడిని అటవీశాఖకు, సాగునీటి సంఘానికి, పంచాయతీకి వాటాగా చెల్లించేవారు. కానీ ఆత్మకూరు చెరువులో దాదాపు 4దశాబ్దాల క్రితం వేసిన తుమ్మ మొక్కలు పెరిగినా వాటిని పట్టించుకోనందున అన్యాక్రాంతం కావడం, ఎండిపోవడం, మట్టిగా మారుతుండడం జరుగుతోంది, ప్రాచిన చరిత్రకలిగి 1098ఎకరాల ఆయకట్టు కలిగిన, ఆరుతూములు కలిగిన, క్రమీణా 5600ఎకరాల ఆయ కట్టుగా మారిన ఆత్మకూరు చెరువులోతట్టు వందలాది ఎకరాల్లో తుమ్మ మొక్కలు నాటిని అధికారులు వాటిని గాలికొదిలేశారని లక్కు ప్రసాద్ పేర్కొ న్నారు. సకాలంలో వాటని వేలం వేసి ఉంటే అదికమొత్తంలో రాబడి వచ్చి ఉండేదన్నారు. నువ్వురుపాడు వద్ద ఒక తూము ఉండగా సక్రమంగా సాగు నీరందడం లేదన్నారు. కాగా చెరువులో తుమ్మచెట్లను వేలం వేసి ఉంటే వివిద పనిముట్లు, పరికరాలు, ఫర్నిచర్‌కు జనాలు అధికంగా పాటలో పాల్గొ ని కొనుగోలు చేసేవారని, అధికమొత్తంలో ఆదాయం వచ్చి ఉండేదని ప్రసాద్ పేర్కొన్నారు. ఇప్పటికైనా వంటచెరుకుగానైనా వేలం వేస్తే కొంతమే రకైనా రాబడి లభిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈమేరకు ఆత్మకూరు అటవీశాఖాధికారికి వారు ఒక వినతపత్రం అందజేసి వివరాలు తెలిపారు. ఇరిగేషన్ అధికారులు కూడా ఈ చెట్ల విషయం గురించి పట్టించుకొనక పోవడం విచారకరమన్నారు. ప్రజల ఆస్థి మట్టిపాలవుతుంటే అధికారులు ఏమీ పట్టనట్లుగా వ్యవహరించడం అత్యంత శోచనీయమన్నారు. ఇప్పటి కైనా స్పందించాలని లక్కు ప్రసాద్ తదితరులు డిమాండ్ చేశారు.

### ఫీజు రీయింబర్స్‌మెంట్ నమోదు ప్రక్రియలో

## సిక్స్ స్టెప్ వెరిఫికేషన్ కీలకం : సోషల్ వెల్ఫేర్ డీడీ

**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** పాలిటెక్నిక్, ఐటిఐ, డిగ్రీ, బి.టెక్ విద్యార్థులు ఫీజు రీయింబర్స్‌మెంట్ పొందడానికి సిక్స్ స్టెప్ వెరిఫికేషన్, రిజిస్ట్రేషన్ ప్రక్రియ కీలకమని జిల్లా సోషల్ వెల్ఫేర్ డీడీ కే శోభారాణి అన్నారు. శు క్రవారం స్థానిక విజ్ఞాన్ జూనియర్ కళాశాలలో ఆరు మండలాల హాస్టల్ వెల్ఫేర్ అధికారులు, ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్స్, సచివాలయాల సిబ్బందితో ఆమె అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. 2025-26 ఫ్రెష్ అడ్మిషన్స్ 15364 గాను 427 మాత్రమే అయ్యాయని మిగతావి పూర్తి చేయాలన్నారు. రెన్యువల్స్ 32,459మంది గాను 26,915 మాత్రం పూర్తయ్యాయని తెలిపారు. మిగతావి పెండింగ్లో ఉన్నాయన్నారు. పోస్టుమెట్రిక్ హాస్టల్‌లో ఉన్నవారికి నెలకు రూ1600 చొప్పున సంవత్సరానికి 16వేలు వస్తుందన్నారు. జిల్లాలో 72 హాస్టల్ గానూ 69 హాస్టల్ సక్రమంగా నడుస్తున్నాయన్నారు. పీఎం-అజయ్ కార్యక్రమంలో భాగంగా కందుకూరు, మనుబోలు హాస్టల్స్‌కు మూడు కోట్ల రూపాయలు శాంక్షన్ అయ్యాయన్నారు. పొదలకూరు గర్ల్స్ హాస్టల్ ప్రప్రోజల్ లో ఉందన్నారు. అలాగే సోషల్ వెల్ఫేర్ హాస్టల్లో మంచి ఫలితాల సాధన కోసం విద్యార్థులను గ్రేడింగ్ చేసి డిసి సెక్షన్ పైన ఎక్కువగా దృష్టి పెట్టామన్నారు. అలాగే బీఎస్సీ నర్సింగ్ పూర్తి చేసిన వారికి జర్మన్ లాంగ్వేజెస్ నేర్పించి ఇతర దేశాల్లో మూడున్నర లక్ష జీతం పొందాలనుకునే వారికి 8 నెలపాటు ట్రైనింగ్ ఇచ్చే కార్యక్రమం ఉందన్నారు. అనంతరం విజ్ఞాన్ కళాశాల యాజమాన్యం సోషల్ వెల్ఫేర్ డిడి కే.శోభారాణిని, పొదలకూరు ఏఎస్ డబ్ల్యూఓ సుధామణిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పొదలకూరు ఏఎస్‌డబ్ల్యూఓ సి హెచ్ సుధామణి, ఆరు మండలాల హాస్టల్ వెల్ఫేర్ అధికారులు, ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాల ప్రిన్సిపాల్ ఎం.సుధాకర్ రెడ్డి, జీ.ఎన్.రెడ్డి, సుబ్బారావు,హనుమంతరావు, కోటి, రఫీలు పాల్గొన్నారు.

## మండలంలో విద్యుత్ అంతరాయం



- విద్యుత్ శాఖ ఏఈ

**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** మండలంలో శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు మండల విద్యుత్ శాఖ ఏఈ షేక్ అక్బర్ శుక్రవారం తెలిపారు. విద్యుత్తు మెయింటెనెన్స్ పనుల్లో భాగంగా బ్రహ్మదేవి, పిడతా పోలూరు, పొట్టెంపాడు, పంటపాలెం, ముత్తుకూరు పరిధి విద్యుత్ సబ్ స్టేషన్లు నందు విద్యుత్తు మరమత్తు పనులు జరగనున్న సందర్భంలో విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నామని ఏఈ అన్నారు. మండల ప్రజలు విద్యుత్ శాఖ సిబ్బందికి సహకారం అందించాలని ఆయన కోరారు. ముత్తుకూరు సబ్ స్టేషన్ నందుఫీడర్ బ్రేకర్ పనులను యుద్ధ ప్రాతిపదికన చేస్తున్నామని ఇక్కడ విద్యుత్ అంతరాయం తగ్గుతుందన్నారు.

## జిల్లాలో బార్లకు నోటిఫికేషన్

**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** నూతన బార్ల నోటిఫికేషన్‌లో భాగంగా ఇటీవల కాలంలో నూతన మద్యం పాలసీ 2025-28 తీసుకు రావడం జరిగింది. నెల్లూరు జిల్లా కి ఓపెన్ క్యాటగిరిలో 50 బార్లు, గీత కులాల వారికి 10 శాతం అనగా 5 మొత్తం 55 బార్లకు నోటిఫికేషన్ ఇవ్వగా అందులో 18 ఓపెన్ క్యాటగిరిలో నాలుగు గీత కులాల వారు కైవసం చేసుకోన్నగా మిగిలిన 32 ఓపెన్ కేటగిరి, గీత కులాలకు రిజర్వ్ కేటగిరి 1 కి ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ, ఆంధ్రప్రదేశ్ మంగళగిరి వారు శుక్రవారం పునః నోటిఫికేషన్ విడుదల చేశారు. అనిర్వహరిత బార్లకు దరఖాస్తులు స్వీకరణకు 17-09-2025 సాయంత్రం 6:00 గంటల వరకు సమయం ఉంటుందని అదేవిధంగా 18-09-2025 నాడు ఉదయం ఎనిమిది గంటలకు లాటరీ డ్రా నెల్లూరులోని కలెక్టరేట్ ఆవరణలోని శంకరం హాల్లో కలెక్టర్ వారి సమక్షంలో లాటరీ పద్ధతిలో రాను నిర్వహించడం జరుగుతుందని దరఖాస్తు చేయు అభ్యర్థులు ఈ మార్పులు చేసిన షెడ్యూల్ ప్రకారం దరఖాస్తు సమర్పించవలసిందిగా నెల్లూరు జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ అధికారులు తెలియజేశారు.

# 2029కి సంపూర్ణ అక్షరాస్యత సాధించేందుకు కృషి చేద్దాం

## కార్పొరేషన్ డిప్యూటీ డైరెక్టర్ మాధురి




**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని నిరక్షరాస్యులైన వయోజనులను గుర్తించి, వారందరినీ అక్షరాస్యులుగా తీర్చిదిద్దే కార్యక్రమాన్ని సమర్ధవంతంగా నిర్వర్తించి, 2029 నాటికి సంపూర్ణ అక్షరాస్యత సాధించేందుకు కృషి చేయాలని కార్పొరేషన్ డిప్యూటీ డైరెక్టర్ మాధురి సూచించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహణలో ఉల్లాస్ అక్షర ఆంధ్ర (న్యూ ఇండియా లిటరసీ ప్రోగ్రాం) కార్యక్రమంలో భాగంగా నగరపాలక సంస్థ కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో స్వయం సహాయక బృందాలకు శిక్షణ తరగతులను శుక్రవారం నిర్వహించారు. శిక్షణలో భాగంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కార్యక్రమం అమలు కోసం 8 అభ్యాసాలపై ట్రైనర్లు నారాయణ రెడ్డి, శ్రీకాంత్‌లు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాధురి మాట్లాడుతూ.. ప్రభుత్వ నిర్దేశాల మేరకు 'అండర్స్టాండింగ్ ఆఫ్ లైఫ్ లాంగ్ లర్నింగ్ ఫర్ ఆల్ ఇన్ సొసైటీ' అమలులో భాగంగా అక్షర ఆంధ్ర అక్షరాస్యత కార్యక్రమాన్ని ప్రారంభించామని తెలిపారు. కార్యక్రమం అమలులో భాగంగా నగర వ్యాప్తంగా నిరక్షరాస్యత ఎక్కువగా ఉన్న ప్రాంతాలను గుర్తించి, వయోజన విద్య అందించాల్సిన వ్యక్తుల వివరాలను సేకరించాలని సూచించారు. మెప్మా విభాగం నుంచి ఉపాధ్యాయులను ఎంపిక చేయడంతో పాటు, పి 4 కార్యక్రమం అమలులో భాగంగా మార్గదర్శకులుగా మారిన ప్రజల నుంచి స్వచ్ఛందంగా బోధన అందించే వ్యవస్థను రూపొందించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గుర్తించిన ప్రజలందరికీ వయోజన విద్యకు అవసరమైన శిక్షణ తరగతులు నిర్వహించేందుకు అవసరమైన ఉల్లాస్ మొబైల్ యాప్, దీక్ష పోర్టల్ తదితర అన్ని ఏర్పాట్లను పూర్తి చేస్తున్నామని తెలిపారు. నెలవారీ సమీక్ష సమావేశాలను అధికారులు అందరితో నిర్వహించి పురోగతిని ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులకు నివేదించేలా అన్ని చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. సమీక్షా సమావేశంలో అడల్ట్ ఎడ్యుకేషన్ నోడల్ ఆఫీసర్ మస్తాన్ రెడ్డి, అర్బన్ ఎంఈఓ తిరుపాలు, మెప్మా ఏఓ సుధాకర్, సూపర్వైజర్ లు రాజశేఖర్, కృష్ణ కిషోర్, స్వయం సహాయక బృందాల సభ్యులు, మెప్మా ఆర్.పి లు పాల్గొన్నారు.


సూర్య
విలేకర్లు కావలెను
తెలుగు పత్రిక రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న నేటి దినపత్రిక సూర్య నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.
కావలసిన సెంటర్లు
నెల్లూరు జిల్లాలోని సంగం, కొడవలూరు, మనుబోలు, అల్లూరు, దగదర్తి, కొండాపురం, కలిగిరి, కలవాయి, విడవలూరు, ఇందుకూరుపేట, కోవూరు, నెల్లూరు పట్టణంలోని దర్గామిట్ట, స్టోన్ హౌస్‌పేట, బాలాజీ నగర్‌లలో విలేకర్లు కావలెను
మీ పూర్తి బయోడేటాతో వారంలోపు క్రింది చిరునామాలో సంప్రదించగలరు.
నేటి దినపత్రిక సూర్య కార్యాలయం
మిలటరీ కాలనీ, రోడ్ నెం.1,ఎల్ఐసి & సిఐడి ఆఫీసు ఎదురుగా, కొండాయపాలెం గేట్ సెంటర్, నెల్లూరు
9000118811, 9000483583

# కావలిలో అక్రమంగా బహుళ అంతస్తుల నిర్మాణం



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలోని స్థానిక సబ్ స్టేషన్ ప్రాంతం అందులో ఉదయగిరి పోవు మార్గంలో మెయిన్ రోడ్‌లో బట్లగుంట ప్రాంతం పక్కన బహుళ అంతస్తుల నిర్మాణం జరుగుతుంది. ఈ స్థలం గతంలో షెడ్యూల్ కులం వారికి ఎస్సీ కార్పొరేషన్ తరపున వారికి ఇవ్వడం జరిగింది. అప్పట్లో అక్కడ కోళ్ల పెంపక ఫామ్ పెట్టి జీవన ఉపాధిగా ప్రభుత్వం కల్పించింది ఏమైందో ఏమో కానీ ప్రస్తుతం అయితే అక్కడ బహుళ అంతస్తులు నిర్మాణం జరుగుతుంది. ఈ బహుళ

## లక్షల్లో నగదు మార్పు.. అధికార పార్టీ నాయకుని అండదండలు !

అంతస్తు భవన నిర్మాణ యజమాని ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీకి జై కొట్టే నాయకుడు. ఈ నాయకునికి ప్రస్తుత తెలుగుదేశం పార్టీలో కీలకంగా వ్యవహరించే వ్యక్తి అండదండలతో ఈ అక్రమ కట్టడాలు కట్టుచున్నట్లు విశ్వసనీయ సమాచారం. కావలి పట్టణంలో ఎన్నో అక్రమ బహుళ అంతస్తులు నిర్మిస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు, ఉన్నత అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు ఉంటున్నారు. కావలి పట్టణం కబ్జా పట్టణంగా మారిపోయిందని అక్కడక్కడ ప్రజలు చర్చించుకోవడం విశేషం. కావలి నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా ఎన్నికైన కావ్య కృష్ణారెడ్డి అవినీతి రహిత పాలన ప్రజలకు అందించాలని కోరుతుంటే రాష్ట్ర ప్రభుత్వం పేదల పట్ల నిజాయితీగా వ్యవహరిస్తుంటే, ఒక ప్రక్క అవినీతి పెరిగిపోతుంది. ఈ అవినీతికి గల కారణాలను విశ్లేషిస్తే కేవలం నగదు లక్షల్లో చేతులు మారుతున్నట్లు సమాచారం. అధికారులు ఒకవేళ నియంత్రించడానికి వెళితే రాజకీయ నాయకుల ప్రోద్బలంతో మౌనం వహిస్తున్నట్లు సమాచారం. ఏది ఏమైనాప్పటికీ



కావలి పట్టణంలో బహుశ అంతస్తులు నిర్మిస్తుంటే వాటి వెనుకరాజకీయ నాయకులు కీలక పాత్ర పోషించడం కావలి పట్టణంలో చర్చినీయాంసంగా మారింది. దీనిపై విజిలెన్స్, ఏసీబీ అధికారులు సమగ్ర విచారణ జరపాలని ఉన్నత అధికారులు ఈ విషయాలను జోక్యం చేసుకోపోతే రాను రాను కావలి పట్టణం కబ్జాల పట్టణంగా మారిపోయేందుకు అవకాశాలు ఉన్నాయని, ఇకనైనా ఉన్నత అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు, ప్రజా సంఘాలు కోరుతున్నాయి.

# కేరళ అర్బన్ కాంక్లేవ్ సమావేశంలో కమిషనర్




**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** కేరళ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా రెండు రోజులపాటు నిర్వహిస్తున్న కేరళ అర్బన్ కాంక్లేవ్ సమావేశంలో నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ శుక్రవారం పాల్గొన్నారు. రాష్ట్ర తొలి సమగ్ర పట్టణ విధానాన్ని రూపొందించడానికి నిర్వహించిన కేరళ అర్బన్ కాన్క్లేవ్ 2025 కొచ్చి ప్రాంతంలోని గ్రాండ్ హయత్ కన్వెన్షన్ సెంటర్లో నిర్వహించారు. 'ఆకాంక్షించే నగరాలు, అభివృద్ధి చెందు సమాజాలు' అన్న థీమ్‌తో నిర్వహించిన ఈ సమావేశాన్ని కేరళ రాష్ట్ర ముఖ్యమంత్రి పినరై విజయన్ ప్రారంభించారు.

# ప్రసన్న బెయిల్ ఈనెల 19కి వాయిదా

**నెల్లూరు లీగల్, మేజర్‌న్యూస్ :** తనకు ముందస్తు బెయిల్ ద్వారా రక్షణ కల్పించాలని రాష్ట్ర హైకోర్టులో కోవూరు మాజీ ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి వేసిన పిటిషన్‌ను రాష్ట్ర హైకోర్టు ఈనెల 19కి వాయిదా వేసింది ప్రసన్న ఈ నెల నాలుగున హైకోర్టులో ముందస్తు బెయిల్ వేశారు అంతకుముందు నెల్లూరు జిల్లా కోర్టులో వేసిన యాంటిసిపేటరీ బెయిల్ దరఖాస్తు డిస్మిస్ కాగా తాజాగా హై కోర్టులో దరఖాస్తు చేసుకున్నారు. అయితే ఈ పిటిషన్ శుక్రవారం విచారణకు వస్తుందని ఆశించారు. హైకోర్టు ఈ పిటిషన్‌ను వచ్చే శుక్రవారం నాటికి వాయిదా వేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

# రసాయనిక ఎరువుల వాడకాన్ని తగ్గించాలి

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** పంటల సాగులో రైతులు మోతాదుకు మించి రసాయనిక ఎరువులు వాడితే భూమీలో ఉన్న సూక్ష్మజీవులు నశించి పంటకు పోషకాలు అందక దెబ్బతినే అవకాశముందని మండల వ్యవసాయాధికారి విజయభాస్కర్ సూచించారు. మండలంలోని కృష్ణంపల్లి రైతుసేవా కేంద్రం పరిధిలో మోతాదుకు మించి ఎరువులు వాడితే కలిగే నష్టాలపై అవగాహన కల్పించి ర్యాలీ చేపట్టారు. కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది సురేష్, కల్యాణ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# 27వ తేదీ స్టాండింగ్ కమిటీ సమావేశం

**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** ఈనెల 27వ తేదీ నూతన జిల్లా ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో జిల్లా ప్రజా పరిషత్ ఏడు స్థాయి సంఘాల సమావేశం జరుగుతాయని జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి జె.మోహన్‌రావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సభ్యులు వీలు చూసుకుని, జిల్లా అధికారులు తప్పక హాజరు కావాలని కోరారు.

# మధ్యాహ్న భోజనం తనిఖీ : ఎంఈఓ



**సీతారాంపురం, మేజర్‌న్యూస్ :** విద్యార్థులకు అందించే డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం తీరును మండల విద్యాశాఖ అధికారి ఎస్.కె మస్తాన్ వలి ఆకస్మికంగా తనిఖీ చేశారు. శుక్రవారం నాడు ఆయన ప్రిన్సిపల్ సమీరారెడ్డితో కలిసి భోజనాన్ని రుచి చూసి సంతృప్తి ప్రయత్నం చేశారు. వంట నాణ్యతను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రతి తరగతి గదిని పరిశీలించి ఐఎఫ్‌పి ప్యానల్ ద్వారా విద్యాబోధన తీరును పరిశీలించారు. అంతే కాకుండా ఆరవ తరగతి విద్యార్థుల క్లాస్ నోట్ బుక్‌ను పరిశీలించారు. ప్రతి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన అందించి వారిలోని ప్రతిభను వెలుకి తీయాలని కోరారు. పదవ తరగతి, ఇంటర్ మీడియట్, విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి మెరుగైన ఫలితాలు సాధించాలని కోరారు. అనంతరం పాఠశాల రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ సమీరారెడ్డి, సీఆర్పీ కులారి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.